క్లుప్తంగా...

ఘనంగా సాంస్కృతిక వేడుకలు



అబిడ్స్: జామ్‌సింగ్ ఆలయంలో సాంస్కృతిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురుగంటి కళాక్షేత్ర శిక్షకురాలు రాధిక గురువు ఆధ్వర్యం లో విద్యార్థులు పలు రంగాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. గుడిమల్కాపూర్‌లోని జామ్‌సింగ్ ఆలయంలో ఈ సాంస్కృతిక వేడుకలు నిర్వహించారు.

చార్మినార్ నుంచి ఒలింపిక్ డే రన్



చార్మినార్: ఒలింపిక్ డే రన్ సందర్భంగా శుక్రవారం చార్మినార్ కట్టడం నుంచి ఎల్‌బీస్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. ఒలింపిక్ డే రన్‌ను టగ్–ఆఫ్–వార్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆదర్శ మహేశ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రన్‌లో భరత్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, ఇమానియల్, ముఖేశ్, సలీం, కొడి సురేందర్, కృష్ణారావు, భానుచందర్, సత్తప్ప పాల్గొన్నారు.

సత్కారం



అబిడ్స్: ప్రముఖ వైద్య నిపుణులు బొట్టు చంద్ర కాంతరావుకు సత్కారం చేశారు. గుట్కా, సిగరేట్, తంబాకు, పాన్ మసాల, వ్యతిరేక అవగాహన ఉద్యమాలతో, సామాజికహిత ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ చంద్రకాంతరావును ప్రముఖ స్థిరాస్థి రంగం నిపుణులు ఎనమల రాజు, కార్పొరేట్ రియలఎస్టేట్ ట్రైనర్ సిరి ఎనమల, సయ్యద్ ఇబ్రహీమ్ ఆయనను సత్కరించారు. మహవీర్ ఆస్పత్రిని మహవీర్ ట్రస్ట్‌కే పూర్తిస్థాయిలో దక్కేలా చంద్ర కాంత్‌రావు ఎంతో కృషి చేశారని కొనియాడారు.

కోటలో శుక్రవారం పూజలు



గోల్కొండ: గోల్కొండ కోటలో పూజలు ఘనంగా జరిగాయి. జగదాంబిక మహంకాళీ అమ్మవారి ఆషాఢబోనాల జాతరను పురస్కరించుకొని ఈ పూజలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అమ్మవారికి దర్శించుకున్నారు. కోటలోని నగీనాబాగ్‌లో అమ్మవారి కోసం నైవేద్యాన్ని తయారు చేసుకున్న మహిళలు నాగదేవత పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం సంప్రదాయ దుస్తుల్లో మహిళలు తలలపై బోనంతో మెట్లు ఎక్కుతూ మహంకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి సురేష్‌చారి పూజలు నిర్వహించారు.

అభినందనలు



మహ్మద్ అబ్దుల్ ముఖీద్‌ను అభినందిస్తున్న పాఠశాల అధ్యాపకులు

విజయనగర్‌కాలనీ: విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ నౌషీర్‌కాతూన్ అన్నారు. ఆల్ ఇండియా లెవెల్ జేఈఈ అడ్వాన్స్‌లో తమ పాఠశాల విద్యార్థి మహ్మద్ అబ్దుల్ ముఖీద్ 591 ర్యాంక్ పొందిన సందర్భంగా శుక్రవారం విజయనగర్‌కాలనీ పాఠశాల ప్రాంగణంలో అభినందించారు. నారాయణ విద్యాసంస్థల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌ఐ నవీన్‌కుమార్, కో ఆర్డినేటర్ చంద్రశేఖర్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఫీజుల పేరుతో విద్యార్థులకు వేధింపులు తగదు

నాంపల్లి: ఫీజుల పేరుతో వేధింపులకు గురిచేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ వంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడురామకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ లింగయ్య, ఇంటర్మీడియట్ విద్యా శాఖ సంయుక్త సంచాలకులు జయేశ్వరికి వినతిపత్రం ఇచ్చారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు, డ్రెస్‌లు, బూట్లు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులు అందించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో చండీ మహాయాగం



ధ్వజారోహణం చేస్తున్న హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి



మహాయాగంలో పాల్గొన్న రమేష్ దంపతులు

- మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ..
- వచ్చే నెల 14వ తేదీ వరకు కొనసాగనున్న యాగం
- ధ్వజారోహణం చేసిన హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. పాతబస్తీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగం సందర్భంగా మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయాన్ని ఇప్పటికే అందంగా ముస్తాబు చేశారు. యాగం సందర్భంగా భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వాహకులు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఆలయ గోపురంతో పాటు ఆలయ ప్రాంగణం, గర్భగుడి, ప్రధాన ద్వారం, ధ్వజ స్తంభాన్ని చక్కగా తీర్చిదిద్దారు. ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ మహాయాగం 22 రోజుల పాటు కొనసాగనుంది.

వచ్చే నెల 14 వరకు..

వచ్చే నెల 14వ తేదీ వరకు రుద్ర సహిత త్రిశత చండీ మహాయాగాన్ని నిర్వహించనున్నారు. హంపీ పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆలయంలో గురువారం ఉదయం ధ్వజారోహన చేసి ఈసారి జరిగే ఆషాఢమాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం గురదేవతా ప్రార్థన, గణపతి పూజ, పుణ్య హవచనం, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. తదుపరి మహాయాగం కొనసాగింది. అమ్మవారి భక్తులు, ఆలయ కమిటీ కార్యదర్శి కాట రమేష్ దంపతులు ఈ మహాయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటికే ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలను పురస్కరించుకుని మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో మహంకాళేశ్వర పరివార సహిత మహంకాళేశ్వరి మహాభిషేకం శాస్త్రోక్తంగా కనుల పండువగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, ఆంజనేయ స్వామి, నవగ్రహ తదితర ప్రత్యేక అభిషేకం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 108 ఆయుర్వేద, సుగంధ ద్రవ్యాలు, పండ్లు, కలశాలతో అమ్మవారికి మహాభిషేకం పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

లోక కల్యాణార్థం...

ఈసారి జరిగే ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సావలను పురస్కరించుకొని ఆలయంలో రుద్ర రహిత త్రిశత చండీ మహాయాగం వైభవంగా నిర్వహిస్తున్నాం. రెండు మూడేళ్లుగా కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా ఎన్నో ఇబ్బందులకు గురైన అమ్మవారి భక్తులకు ఇక నుంచి ఎలాంటి ఆపదలు రావొద్దని కోరుతూ లోక కల్యాణార్థం ఈ మహాయాగం నిర్వహిస్తున్నాం.

– గాజుల అంజయ్య, మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన టోలిచౌకి, నానల్‌నగర్, గోల్కొండ డివిజన్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న వరద నీటి పైప్‌లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం లేదని, దీనికి సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. వర్షాలకు మట్టికుప్పలు కాస్తా బురద గుంటలుగా మారాయని ఆయన అన్నారు. వృథాగా పడి ఉన్న మట్టి కుప్పలు అవసరం లేకపోతే వెంటనే వాటిని తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, టోలిచౌకి కార్పొరేటర్ ప్రతినిధి హారూన్‌ఫరాన్, జలమండలి డీజీఎం ఖాజా జవహర్‌అలీ తదితరులున్నారు.

ఆకట్టుకున్న యోగా ప్రదర్శన



యోగా ప్రదర్శనలో స్కూల్ కరస్పాండెంట్ ప్రణిత, జ్యోతి తదితరులు

జియాగూడ: విద్యార్థులకు చిన్నతనం నుంచే యోగా పట్ల ఆసక్తి కనబరిచే విధంగా యోగా తరగతులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని శ్రీసాయి హైస్కూల్ కరస్పాండెంట్ కె.ప్రణిత అన్నారు. ఈ మేరకు శుక్రవారం సబ్జిమండి శ్రీసాయి హైస్కూల్‌లో యోగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ప్రదర్శనలో సూర్యనమస్కారాలు, షుగర్, బీపీ లాంటి వ్యాధులు దరిచేరకుండా చేసే యోగా పద్ధతులను చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ రేణురాధ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఒలింపిక్ రన్ ప్రారంభం



ఒలింపిక్ రన్‌ను ప్రారంభిస్తున్న వీహెచ్

సుల్తాన్‌బజార్: విద్యతో పాటు క్రీడలను అందిస్తున్న ఘణత హనుమాన్ వ్యాయామశాలకే చెందుతుందని మాజీ ఎంపీ, హనుమాన్ వ్యాయామశాల అధ్యక్షుడు వి.హన్మంతరావు అన్నారు. శుక్రవారం సుల్తాన్‌బజార్ హనుమాన్ టేక్డిలోని హెచ్‌వీఎస్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఒలింపిక్ రన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వీహెచ్ హాజరై కాగడా జ్యోతిని వెలిగించి జెండా ఊపీ రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... హనుమాన్ వ్యాయామశాల విద్యాసంస్థకు ఎంతో చరిత్ర ఉందని, విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తూ ఎంతోమంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన ఘనత హనుమాన్ వ్యాయమశాలకు ఉందన్నారు. ఈ ఒలింపిక్ రన్ హనుమాన్ టేక్డి నుంచి అబిడ్స్ మీదుగా ఎల్బీస్టేడియం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో హనుమాన్ వ్యాయామశాల కార్యదర్శి మైథిలి శరణ్, లక్ష్మణ్, కిషన్, ప్రత్యుష్, విశాల్, మల్లేష్‌యాదవ్, జయరాజ్ యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

బీజేపీ హయాంలో సంఘ సేవకులకు గుర్తింపు



గోల్కొండ: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనలో సంఘసేవకులకు, దేశ భక్తులకు విశిష్ట సేవలు అందించిన వారికి సరైన గౌరవం లభిస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం ఆయన గుడిమల్కాపూర్‌లోని పద్మశ్రీ ఎక్కా యాదగిరిరావును కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి 9 ఏళ్ల పాలనలో నరేంద్రమోదీ సాధించిన విజయాల కరపత్రాన్ని అందించారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు దేవర వంశీ తదితరులున్నారు.

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఘనంగా కోట బోనాలు

జియాగూడ: సీఎం కేసీఆర్ ప్రభుత్వ మయాంలో గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాలను ఘనంగా జరుగుతున్నాయని బీఆర్‌ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి జీవన్‌సింగ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జియాగూడ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నరహరిచారి ఆధ్వర్యంలో గోల్కొండ కోట బోనాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి బాబు, ఇన్‌చార్జ్ మంతటి నర్సింహా పాల్గొన్నారు.



వైభవంగా బొడ్రాయి పండగ



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్టలో బొడ్రాయి (పోత లింగన్న) పండగ శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యింది. ఉదయం పాత బొడ్రాయి జీర్ణోద్ధరణ చేశారు. అనంతరం నూతన విగ్రహంతో కుమ్మర్‌వాడీ, చాంద్రాయణగుట్ట, హరిజనబస్తీ, కేశవగిరి, ఇంద్రానగర్ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చాంద్రాయణగుట్ట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఎ.జావిద్, డీఐ షాకీర్ అలీ, ఎస్సై పోచయ్యలు బందోబస్తును ఏర్పాటు చేశారు. శనివారం నూతన బొడ్రాయి పోతలింగన్న విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడి మృతి

నాంపల్లి: రైలు ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన నాంపల్లి జీఆర్పీ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సనత్‌నగర్–ఫతేనగర్ రైల్వే స్టేషన్ల మధ్యలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 30 ఏళ్ల ఓ గుర్తు తెలియని యువకుడు రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే సిబ్బంది ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి భద్రపరిచారు. సంబంధీకులు నాంపల్లి జీఆర్పీ పోలీసులను లేదా 9989872799లో సంప్రదించాలన్నారు.

ఆషాడి త్రిరాత్రి ఏకాదశి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి



పుస్తె శ్రీకాంత్

చార్మినార్: పురానాపూల్‌లోని రుక్మిణీ విఠలేశ్వర ఆలయంలో నిర్వహించనున్న ఆషాడి త్రిరాత్రి ఏకాదశి ఉత్సవాలను పురస్కరించుకొని అవసరమైన ఏర్పాట్లను చేయాలని ఉత్సవాల నిర్వాహకులు, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పుస్తె శ్రీకాంత్ జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులను కోరారు. ఈనెల 30న ఆలయంలో ఆషాడి త్రిరాత్రి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా శ్రీ రుక్మిణీ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నామన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ లైట్లు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.

సామూహిక కుంకుమార్చన



యాకుత్‌పురా: హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో ఆషాఢమాసం బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా శుక్రవారం అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఉదయం ఆలయ కమిటీ తరఫున బల్కంపేట ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాందేవ్ అగర్వాల్, ప్రతినిధులు రాజారత్నం, జీవన్ కపూర్, క్రాంతికుమార్, విజయ్‌కుమార్, రజత్, ప్రణీత్, సాయినాథ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చార్మినార్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చార్మినార్ సీబీడీ ఏడీఈ తెలిపారు. ఖిల్వత్ విద్యుత్ ఫీడర్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయండి



బస్తీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే పాషా ఖాద్రీ

యాకుత్‌పురా: ప్రధాన రోడ్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన నియోజకవర్గం పరిధిలోని రెయిన్‌బజార్, ఎస్సార్టీ కాలనీ, కురుమగూడ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలకు ప్రమాదాలు జరగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్మాణ పనులు కొనసాగుతున్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పర్యటనలో మజ్లిస్ పార్టీ నాయకులు, జీహెచ్‌ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ ఇంజినీరింగ్ విభాగం, జలమండలి, టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఆహ్వానం



లక్ష్మణ్‌కు ఆహ్వానపత్రం అందజేస్తున్న శ్రీరాములు తదితరులు

చార్మినార్: పాతబస్తీ మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు నోట్ బుక్స్‌తో పాటు ఉత్తమ విద్యార్థులకు క్యాష్ అవార్డులను అందజేయనున్నట్లు ఓల్డ్ సిటీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల శ్రీరాములు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ తమ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మణ్‌కు ఆహ్వాన పత్రం అందజేశామని తెలిపారు. వచ్చే నెల 2న హనుమాన్‌నగర్ ఫేజ్–3లోని సత్ క్రుప వసంత్ బంకేట్ హాల్‌లో నోట్ బుక్స్, క్యాష్ అవార్డులను అంజేయనున్నామన్నారు. న్యాయమూర్తి లక్ష్మణ్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ పుప్పాల రవీందర్‌కుమార్‌తో పాటు పలువరు అధికార, అనధికార ప్రముఖులు పాల్గొంటారన్నారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్, శ్రావణ్, ప్రధాన కార్యదర్శి హన్స్‌రాజ్, కోశాధికారి నర్సింగ్ రావు, కన్వీనర్ భానుమూర్తి తదితరులున్నారు.

మహిళలకు సత్కారం

అబిడ్స్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాల ప్రజలకు ఆదరణ లభిస్తుందని టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని పేర్కొన్నారు. టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రావీణ్యం చెందిన మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల కోసం ప్రభుత్వం అండగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలన్నారు. విక్రమ్‌కుమార్, కేఆర్.రాజ్‌కుమార్, బాల్‌రాజ్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్‌కుమార్, హరిబాబు, వైదిక్ శాస్త్రి, శంకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



మహిళలను సత్కరించిన డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని

పురానాపూల్ జంక్షన్ పనులు వేగవంతం చేయాలి



అబిడ్స్: పురానాపూల్ జంక్షన్ అభివృద్ధి పనులను ఇతర శాఖల అధికారులతో కలిసి వేగవంతంగా పూర్తి చేయాలని నగర ట్రాఫిక్ పోలీస్ అడిషనల్ కమిషనర్ సుధీర్‌బాబు పేర్కొన్నారు. పురానాపూల్ జంక్షన్‌ను ట్రాఫిక్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అభివృద్ధి పనులను, సమస్యలను జీహెచ్‌ఎంసీ, ఎలక్ట్రికల్, ఇతర శాఖ అధికారులతో కలిసి పూర్తి చేయాలన్నారు. పురానాపూల్ నుంచి జియాగూడ వరకు, టప్పాచబుత్ర వరకు వాహనాలు సునాయాసంగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు ఏ మాత్రం ఉత్పన్నం కాకుండా అందరూ కృషి చేయాలన్నారు. ట్రాఫిక్ డీసీపీ అశోక్, అడిషనల్ డీసీపీ ప్రసాద్, ట్రాఫిక్ ఏసీపీ కోటేశ్వర్ రావు, గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మోదీ పథకాలతోనే బీజేపీకి ఆదరణ



ఇంటింటికీ బీజేపీలో పాండు యాదవ్, చంద్రశేఖర్

అబిడ్స్: ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ పథకాలతోనే బీజేపీ ఆదరణ లభిస్తుందని గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పాండుయాదవ్ పేర్కొన్నారు. బేగంబజార్‌లోని పలు ప్రాంతాల్లో బీజేపీ నాయకులు దాసరి చంద్రశేఖర్‌తో కలిసి ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాండుయాదవ్ మాట్లాడుతూ.. అన్నివర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్‌తో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్‌ఎస్ ఇంటికి పోవడం ఖాయమన్నారు. మోదీ పథకాలతో తెలంగాణ నలుమూలలా బీజేపీ విజయం సాధిస్తుందన్నారు.

గో వధ నిషేధ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

సుల్తాన్‌బజార్: దేశంలో గో వధ నిషేధ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అయితే కొంతమంది గో రక్షణ పేరుతో గోవులను అమ్మేస్తున్న మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని యూత్ ఖురేషి కమ్యూనిటీ సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సంస్థ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మహ్మద్ మన్సూర్ చౌదరి, నాయకులు ఖలీద్ హసీన్‌ఖురేషి, అతిక్ ఖురేషి, జావేద్, బషీర్‌లు తదితరులు మాట్లాడారు. నగరానికి గోవులను తరలిస్తున్న కొందరు ఆ గోవులను ఏ ప్రభుత్వ గోశాలలకు పంపిస్తున్నారని ప్రశ్నించారు. కొందరు డబ్బు సంపాదించుకోవడానికి స్మగ్లింగ్ మాఫియాగా ఏర్పడి నగరానికి పశువులను తరలిస్తున్న వాహనాలను నిలిపివేసి దోచుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా జంతు సంరక్షణ చట్టాన్ని కఠిన అమలు చేయడంతో పాటు గో సంరక్షణ పేరిట గోవులను విక్రయిస్తే అక్రమ దందాలకు పాల్పడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పురస్కార ప్రదానం



విఠలాచార్యకు పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న జస్టిస్ లక్ష్మణ్, కేవీ రమణాచారి తదితరులు

గన్‌ఫౌండ్రీ: కిన్నెర ఆర్ట్ థియేటర్, ద్వానా సాహితీ కుటీరంల సంయుక్త ఆధ్వర్యంలో సాహిత్య సవ్యసాచి డాక్టర్ ద్వానా శాస్త్రి 76వ జయంతిని పురస్కరించుకుని రచయిత విఠలాచార్యకు శుక్రవారం రవీంద్రభారతిలో కిన్నెర ద్వానా శాస్త్రి స్మారక పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. సాహిత్యకారులను గుర్తించి పురస్కారాలను అందజేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ.రమణాచారి, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, నేటి నిజం సంపాదకులు బైసా దేవదాస్, శాస్త్రి కుమారుడు శశికాంత్, కిన్నెర ఆర్ట్ థియేటర్ కార్యదర్శి మద్దాలి రఘురామ్ పాల్గొన్నారు.

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి



గౌలిపురలో..



నివాళులర్పిస్తున్న దేవర వంశీ తదితరులు

గౌలిపురా: శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివని బీజేపీ నాయకుడు ఆదర్శ మహేశ్ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గౌలిపురా డివిజన్‌లోని హనుమాన్‌నగర్ మంగళముఖి ఆలయం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమాల్‌పూర్ చంద్రశేఖర్, గౌలిపురా డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రఘుకాంత్, నాయకులు సుమన్‌కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్‌లో..

గోల్కొండ: గుడిమల్కాపూర్‌లోని దాదావాడీ జైన్ మందిర్‌లో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ నేత దేవర వంశీ నివాళులర్పించారు. బీజేపీ నేత అశోక్ ఆధ్వర్యంలో కార్వాన్‌లో శ్యామప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులర్పించారు.